01ATP10F_01ATP10F.qxd 10-08-2025 PM 11:04 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 11 ఆగస్టు 2025 పేజీలు : 04

పీఏబీఆర్ డ్యాంలో 2.924 టీఎంసీలకు చేరిన నీటిమట్టం..!

- డ్యాంలోకి 1,960 క్యూసెక్కులు మేర కృష్ణా, తుంగభద్ర జలాలు - జలాశయంలో ఇప్పటి వరకు ప్రారంభంకాని విద్యుత్ ఉత్పత్తి



పీఏబీఆర్ డ్యాంలోకి చేరుతున్న కృష్ణాజలాలు,లింక్ ఛానల్ ద్వారా డ్యాంలోకి చేరుతున్న తుంగభద్ర జలాలు, డ్యాంలో 430 మీటర్లకు చేరిన నీటిమట్టం

ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు సాగు, తాగునీటిని అందిస్తున్న డాక్టర్ కె.ఎస్.పెన్నఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో (పీఏబీఆర్) ఆదివారం నాటికి నీటి మట్టం 2.924 టీఎంసీలకు చేరింది. ఈనెల 1వ తేదీ నుంచి డ్యాంలోకి బెలుగుప ్ మండలంలోని జీడిపల్లి జలాశయం నుంచి కృష్ణా జలాలు చేరుతుండగా 2వ తేదీ నుంచి ఉరవకొండ మండలం మోపిడి గ్రామంవద్దగల హెచ్ఎల్సీ లింక్ ఛానల్ నుంచి తుంగభద్ర జలాల చేరిక ప్రారంభమైంది. పీఏబీఆర్ జలాశయం నీటి సామర్థ్యం 11.100 టీఎంసీలు (443.000 మీటర్లు) కాగా ప్రస్తుతం 2.924 టీఎంసీలకు (430.400 మీటర్లు) చేరిందని డ్యాం అధికారులు తెలిపారు. డ్యాంలోకి హంద్రీనీవా కాలువ ద్వారా జీడిపల్లి జలాశయం నుండి కృష్ణా జలాలు 1,855 క్యూసెక్కులు, హెచ్ఎల్సీ ద్వారా మోపిడి లింక్ ఛానల్ నుండి తుంగభద్ర జలాలు 105 క్యూసెక్కులు చేరుతున్నాయి. డ్యాం నుండి కుడి కాలువ, విద్యుత్ ఉత్పత్తి, తాగునీటి అవసరాలు తదితరాలు కలిపి 120 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో కొనసాగుతోంది.

నేత్రదానానికి ముందుకొచ్చి.. స్ఫూర్తిగా నిలిచిన ఎమ్మెల్యే దగ్గుపాటి

- తన పుట్టినరోజున నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యే
- ఈ పదవి ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టిన భిక్ష
- ఆయనతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటా
- అర్బన్ నియోజకవర్గంలో ఘనంగా ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు

నేత్రదానం చేసేందుకు అగ్రిమెంట్ మీద సంతకం చేస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 10 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన జన్మదినం సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. తన మరణానంతరం తన నేత్రాలను దానం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇవాళ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు భారీ స్థాయిలో నిర్వహించారు. 50 డివిజన్లు, 4 పంచాయతీలలో ఆయన జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా దగ్గుపాటి నివాసంలో ఉదయం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆయన రైల్వే స్టేషన్ మార్గంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, కోర్టు రోడ్డులో ఉన్న శ్రీ వరదాంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన కుమార్తె ఆశ్రిత రోగులకు వారు బంధువులకు, అన్నదానం, పాలు బ్రెడ్డు పంపిణీ చేశారు. నారాయణపురంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనాధాశ్రమంలో వస్త్ర దానం, స్కూల్ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేశారు. కొంతమంది పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకు అంతా మంచి జరగాలని పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కోర్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్బన్ టీడీపీ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. టిడిపి నాయకులు పళ్ళతో ఏర్పాటు చేసిన భారీ గజమాలతో ఎమ్మెల్యే దగ్గుపాటిని సన్మానించారు. భారీ కేక్ ను కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా జై దగ్గుపాటి అన్న నినాదాలతో మారుమ్రోగించారు. పార్టీ కార్యాలయం వద్ద రెడ్ క్రాస్ తో పాటు ఆలంబన జనార్ధన్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించారు. ముందుగా తన నేత్రాలను దానం చేసి.. ఎమ్మెల్యే దగ్గుపాటి స్ఫూర్తిగా నిలిచారు. ఎమ్మెల్యే తోపాటు వారి సతీమణి శ్రీలక్ష్మి, కుమార్తె ఆశ్రితలు నేత్రదానం అందించారు. మనం చనిపోయిన తర్వాత మనకు వెలుగునిచ్చే విధంగా దేవుడు మంచి అవకాశం ఇచ్చారని..ప్రతి ఒక్కరూ నేత్రాలను దానం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు తనకు వచ్చిన ఈ ఎమ్మెల్యే పదవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టిన భిక్ష అని అన్నారు. తనకున్న ఈ స్థాయికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎప్పటికీ వారికి రుణపడి ఉంటానన్నారు. నన్ను నమ్మి ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన అనంతపురం ప్రజలకు శక్తి ఉన్నంతవరకు పనిచేస్తానన్నారు. నాలుగేళ్లలో అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, దగ్గుపాటి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బొప్పేపల్లి చెరువుకు నీటి కేటాయింపుపై రైతుల హర్షం

- కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

పూడికతీత పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పుట్లూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త

మండలంలోని సంజీవపురం గ్రామ సమీపంలో వున్న సుబ్బరాయసాగర్ నుండి యల్లనూరు మండలం బొప్పేపల్లి చెరువుకు 0.100 టిఎంసిల నీటిని కేటాయిస్తూ ప్రభుత్వం జిఒ అమలు చేసిందని దీంతో 40 ఏళ్ల రైతుల సాగునీటి కలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడులు సాకారం చేయడం పట్ల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. సుబ్బరాయసాగర్ నుండి బొప్పేపల్లికి చేరే కాలువల్లో పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆదివారం పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. బొప్పేపల్లి చెరువుకు నీరు చేరితే దాదాపు 15 గ్రామాలకు సాగు, తాగునీటి సమస్య తీరుతుందని దీంతో రైతులు సమృద్ధిగా పంటలు సాగుచేసుకుని ఆనందంగా వుంటారన్నారు. జంగిల్ క్లియరెన్స్ పూడికతీత పనులకు చల్లా రాజేంద్రప్రసాద్ 2 లక్షలు సాయం అందచేయడం పట్ల ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదవాలు తెలుపుతున్నామన్నారు.

గతనప్రభుత్వం ఏనాడు కాలువ పనులు గాని, మరమ్మతులు చేసిన పాపానపోలేదన్నారు. అంతేకాకుండా రైతులకు కేటాయించిన నీటిని కూడా విడుదల చేసేవారుకాదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. హెచ్ఎల్సి అధికారులు, నాయకులు బాలరంగయ్య, జిసి బాబు, సుదర్శన్‌నాయుడు, చెన్నారెడ్డి, శ్రీనివాసులనాయుడు, యల్లనూరు మండలం నాయకులు రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

అనంత చరిత్రకు సజీవ దర్పణం సుల్తాన్ వారసులు

- ఆవిష్కరణకు విచ్చేసిన విశ్రాంత డిజిపి ఏకే ఖాన్ తదితరులు - ఆద్యంతం సందడిగా సాగిన సాహితీ కార్యక్రమాలు

సుల్తాన్ వారసుల పుస్తకావిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు

హాజరైన అభిమానులు

సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 10 ప్రభాతవార్త బ్యూరో

దశాబ్దాల అనంత చరిత్రకు దర్పణంగా నిలిచిన టిప్పు సుల్తాన్ వారసులు సమాంతర చరిత్రను అభివృద్ధిలో మమేకం కావడం అభినందనీయమని పలువురు వక్తలన్నారు. జిల్లా కేంద్రంలో స్థిరపడి వందల ఏళ్లుగా అనంత అభివృద్ధిలో భాగస్వాములైన కెఎం షఫీవుల్లా, అత మ్కథ సుల్తాన్ వారసులు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆదివారం ఘనంగా జరిగింది. ముతవల్లీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిసిసి చైర్మన్ కెఎం షకీల్ షఫి నేతృత్వంలో స్థానిక బెంగుళూరు రోడ్లు సమీపంలోని ఆర్.కన్వెన్షన్‌లో మేయర్ వసీంతోపాటు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు కెఎం.సైఫుల్లా, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్, టిడిపి నేత్చలు జయరాంనాయుడు, అడ్వకేట్ ఆదెన్న, కాంగ్రెస్ నాయకులు దాదా గాంధీ, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రచయితలు, కవులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పుస్తకావిష్కరణ, షఫీవుల్లా ఆత్మీయ అభినందన కార్యక్రమం అట్టహాసంగా సాగింది. కేఎం షకిల్ షఫి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ మాజీ సలహాదారుడు, విశ్రాంత డిజిపి ఏకె ఖాన్, ఆయన కుమారుడు కలెక్టర్ ముజిమిల్ ఖాన్, పారిశ్రామిక వేత్త మోసిఖాన్, షఫీవుల్లా, సీనియర్ రచయిత డాక్టర్ పతికి రమేష్ నారాయణ తదితరులు ఆత్మీయ అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. జిల్లా చరిత్రలో ఎన్నో కీలక సందర్భాలలో కమ్మూరు వంశస్తులు చేసిన భూదానాలు, అభివృద్ధి కార్యక్రమాలతో మమేకమైన చరిత్ర వినూత్నంగా ఉందని ఈ తరం వారు తెలుసుకోవాల్సిన విషయాలెన్నో ఉన్నాయన్నారు. జిల్లాలో జరిగిన ఎన్నో మరువరాని సంఘటనలకు సజీవ సాక్ష్యమైన కెఎం షఫీవుల్లా ఆత్మకథ ప్రతిఒక్కరూ చదవాల్సిన పుస్తకాన్ని కవి గుంటి మురళీ చక్కగా తీర్చి దిద్దారని అభిప్రాయ పడ్డారు. ముఖ్యంగా టిప్పు సుల్తాన్ వంశ వారసులుగా నిలిచిన కెఎం వంశస్తులైన ఇమాముద్దీన్, అమీరుద్దీన్, ఖాన్ బహుద్దూర్ కెఎం రహంతుల్లా తదితరులు చిరస్మరణీయ జ్ఞాపకాలు విలక్షణ వ్యక్తిత్వాలను పుస్తకంలో వివరించిన తీరును అభినందించారు. అదే విధంగా డిఆర్ఓ మలోలా, మాజీ మున్సిపల్ చైర్మన్ నూరు మహ్మద్, సీనియర్ అడ్వకేట్ సంపత్‌కుమార్, డాక్టర్ బట్టా రామ్మోహన్, సామాజిక సేవా కార్యకర్త ఏజీ అనిల్‌కుమార్‌రెడ్డి, తదితరులు పుస్తకం గురించి మాట్లాడారు. ఘనమైన వారసత్వాన్ని సేవా కార్యక్రమాలతో క్రీడలకు ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చారని, వారి చరిత్ర, సామాజిక కృషి మరింత ఘనంగా సాగాలని ఆకాంక్షించారు. అంతకు ముందు పుస్తకరచయిత గురించి మురళీకృష్ణను ఏకె ఖాన్ ఆధ్వర్యంలో ఆత్మీయ అతిథులుగా ఘనంగా సత్కరించారు. తెలంగాణ ప్రభుత్వ మాజీ సలహాదారుడైన రిటైర్డ్ డిజిపి ఏకె ఖాన్ తన ప్రసంగంలో సుల్తాన్ వారసులు పుస్తకం గురించి ప్రస్తావిస్తూ భవిష్యత్ తరాల కోసం ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని ప్రేరణ ప్రోత్సాహం భవిష్యత్తు తరాల వారి కోసం వెళ్లడించారు. తాను ఏసిబిలో పని చేసినప్పుడు ఎందరో అధికారుల అవినీతి అక్రమాల గురించి తెలుసుకున్నానని విద్య, వైద్య రంగాలలో ప్రభుత్వాలు ఎంత చేస్తున్నా ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయన్నారు. క్రిసెంట్ స్కూల్ అధినేత కెఎం.షఫీవుల్లా కుటుంబం విద్య, వైద్య రంగాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా చేస్తున్న సేవలు అపారమన్నారు. తాను ఇక్కడే ఆర్ట్స్ కళాశాలలో చదివానని ఆ కాలేజీ కోసం భూమి దానం చేసింది ఈ కుటుంబమేనని ఇప్పుడు నా దృష్టికి వచ్చిందన్నారు. సంపద సృష్టించడం ముఖ్యం కాదని సమాజ అభ్యున్నతి ప్రతి ఒక్కరు పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా పని చేసిన ముజిమిల్‌ఖాన్ మాట్లాడుతూ.. తాను కలెక్టర్‌గా ఎక్కడికెళ్లినా మీరు ఏ ఊరి మనవుడు, ఎ వరి కుమారుడు అని అడుగుతున్నారని, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఏకె ఖాన్ కొడువే కదా అని అడుగుతుంటారని గుర్తు చేశారు. మా అవ్వ, తాతగారి ఊరైన అనంతపురం అంటే మాకు ఎంతో ఇష్టమని చిన్నప్పుడు ఎక్కువగా ఇక్కడికి వచ్చే వాడినని, విద్య రంగానికి ఎంతో కృషి చేస్తున్న కెఎం.షఫీవుల్లా కుటుంబం విలువలను నేర్పిందని ఆయన వెల్లడించారు. రాష్ట్రం విడిపోయి మేము తెలంగాణ గడ్డపై ఉన్నా అనంతపురం అంటే ఎంతో అభిమానమని కలెక్టర్ వివరించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తన ప్రసంగంలో కెఎం.షఫీవుల్లా ఆత్మకథను వివరిస్తూ సుల్తాన్ వారసుల పేరుతో పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. నేను ఎన్నో పదవులు అనుభవించానని, నా విజయాల వెనుక కెఎం.షకిల్ షఫి హస్తం ఉందన్నారు. తాను ఒక కళాశాలను నెలకొల్పితే అందుకు భూమిని కూడా తమకు ఇచ్చి సహకరించారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎజి అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం నగరంలోని పాతూరులో విక్టోరియా ఆసుపత్రికి, ఆర్ట్స్ కాలేజీకి భూదానం చేసిన కుటుంబం కెఎం.షఫీవుల్లా పూర్వీకులని గుర్తు చేశారు. ఇలాంటి భూదానాలు అనంతపురం నగరంలో చేసిన గొప్ప వ్యక్తుల, దాతల విగ్రహాలను అనంతపురం నగరంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఇతర ముఖ్యులు మునిరత్నం శ్రీనివాసులు, సుబ్బయ్య, పరిటాల శైలజా, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సచివాలయాల్లో సిబ్బంది కొరత

కంబదూరు ,ఆగస్టు 10, ప్రభాతవార్త

కంబదూరు మండలంలోని 16 సచివాలయాల్లో 144 మంది ఉద్యోగులకు గాను 108 మంది గ్రామ వార్డు సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో మిగతా 36 మంది ఉద్యోగులను ఇక్కడ భర్తీ కాలేదు. గ్రామ సచివాలయాల్లో పూర్తిస్థాయిలో ఉద్యోగులు లేకపోవడంతో ఆయా శాఖలకు సంబంధించిన పనుల్లో జాప్యం జరుగుతోందని ప్రజలు మండిపడుతున్నారు. కంబదూరు మండలంలోని పలు సచివాలయల్లో డిజిటల్ అసిస్టెంట్లు లేకపోవడంతో కుల దృవీకరణ పత్రాలు , ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బదిలీల్లో 16 మంది డిజిటల్ అసిస్టెంట్లకు గానూ 10 మందిని ప్రభుత్వం నియమించింది. మిగిలిన 6 సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ లు లేక సచివాలయ సేవలు మసకబారుతున్నాయి. పలు సచివాలయాల్లో ఇద్దరు ముగ్గురు మాత్రమే ఉన్నారు. దీంతో అన్ని శాఖల పని భారం వారిపై పడడంతో నలిగిపోతున్నారు. ఉన్నవాళ్లు సైతం పని భారంతో మరో మండలానికి వెళ్లాలని ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. సచివాలయంలో సిబ్బంది లేకపోవడం వల్ల గ్రామాల ప్రజలు సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు.

ఉద్యోగులను నియమించాలి

ఎస్సీ ఎస్టీ జేఏసీ మండల అధ్యక్షుడు డాబా రమేష్

ఇటీవల సచివాలయ ఉద్యోగుల బదిలీలు నిర్వహించినా మండలానికి పూర్తిస్థాయిలో ఉద్యోగులను కేటాయించ కపోవడం విచారకరం. 36 మంది ఉద్యోగుల కొరత ఉంటే పనులుఎలా అవుతాయి. కలెక్టర్ స్పందించి మండలానికి సచివాలయ సిబ్బందిని నియమించాలి.

యుద్ధ ప్రాతిపదికన గంగినేపల్లి బ్రిడ్జిని మరమ్మతులు చేయండి

- పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించిన, ఎమ్మెల్యే పరిటాల సునీత

- ఎమ్మెల్యే సునీత ఆదేశాల మేరకు వర్షానికి దెబ్బతిన్న బ్రిడ్జిని పరిశీలించిన టిడిపి నాయకులు



కూలిపోయిన బ్రిడ్జిని పరిశీలిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 10 ప్రభాతవార్త

శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న మండల, పరిధిలోని, గంగినేపల్లి బ్రిడ్జికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అధికారులను ఆదేశించారు. సమీప గ్రామాల పరిధిలో గత రాత్రి భారీ వర్షం కురవ డంతో బ్రిడ్జి పూర్తిగా దెబ్బతింది.దీంతో గంగినేపల్లి, ఎర్రోని పల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలతో పాటు ఎస్టీ కాలనీల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత బ్రిడ్జిని పరిశీలించి మరమ్మతులకు అంచనాలు వేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే టిడిపి నాయకులను కూడా అక్కడికి వెళ్లి పరిస్థితి పరిశీలించాలని, ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఈ మేరకు అధికారులు, టిడిపి నాయకులు ఎల్.నారాయణ చౌదరితో పాటు ఇతర నాయకులు బ్రిడ్జిని పరిశీలించారు. ఇప్పటికే ఈ మార్గంలో రోడ్డు నిర్మాణానికి అంచనాలు కూడా సిద్ధం చేశారు, ఈ సందర్భ ంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ..గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల భారీ వర్షానికి బ్రిడ్జి దెబ్బతినే పరిస్థితి వచ్చిందని టిడిపి నాయకులు అన్నారు. గతంలో గ్రామస్తులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా.. వైసీపీ నాయకులు పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం ఆరు లక్షల రూపాయల మండల నిధులతో తాత్కాలిక మరమ్మతు పనులు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. పనులు కూడా వెంటనే ప్రారంభించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు యల్ నారా యణ చౌదరి, హిందూపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు దండు ఓబులేసు, టిడిపి మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి

- అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి

- కంట్రోల్ రూమ్ సేవలు వినియోగించుకోండి

- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి(కలెక్టరేట్), ఆగస్టు 10, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కలెక్టర్ అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించి, ప్రజలు, అధికారులకు పలు సూచనలు జారీచేశారు. ఈ టెలికాన్ఫరెన్సులో జేసి అభిషేక్ కుమార్, ఆర్డీవోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉంటే వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని సూచించారు.లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని, టామ్ టామ్ లేదా మైకుల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని ఆర్డీవోలు, తహశీల్దార్లకు కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్, వైద్య, ఆరోగ్యం, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , విపత్తు నిర్వహణ (అగ్నిమాపక) తదితర శాఖల అధికారులు, వారి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అలాగే అధికారులు అందరూ జిల్లా కేంద్రం / వారు పనిచేసే స్థానంలోనే అందుబాటులో ఉండాలన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు 24 గంటలు పని చేసేలా జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, భారీవర్షాలకు సంబంధించి ఏదైనా సమాచారాన్ని కంట్రోల్ రూమ్ నెంబర్ 08555289039కు కాల్ చేసి తెలుసుకోవచ్చన్నారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ముఖ్యంగా తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు. తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదనీ, విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు. విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియజేయాలన్నారు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదనీ, బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలన్నారు. చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలనీ, ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదన్నారు. గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదని, ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయాలన్నారు. వర్షం పడుచున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుందన్నారు.కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదనీ , ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి జేఎల్ఎం, ఏఎల్ఎం, ఎల్ ఎం లేదా ఏఈ ల దృష్టికి తీసుకెల్లాలన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉంది తగిన జాగ్రత్తలు తీసుకుని సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోరారు.

విలువలకు పాతర..ఆ అధికారికి జాతర..!

పక్కదారి పట్టిన పేదల బియ్యం స్వాధీనం

కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

4 >>

హామీలు గాలికి వదిలేసిన చంద్రబాబు

కరపత్రాలు పంపిణీ చేస్తున్న దీపిక

హిందూపురం టౌన్ ఆగస్టు 10 ప్రభాతవార్త

అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పేరుతో పథకాలు ప్రకటించి అధికారంలోకి వచ్చాక హామీలు గాలికి వదిలేసారని హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక ఆరోపించారు. ఆదివారం హిందూపురం రూరల్ మండలం బాలంపల్లి, మలుగూరు, మనేసముద్రం పంచాయతీలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపిక ఆయా గ్రామాలలో ఇంటికి వెళ్లి చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబుని నమ్మి ఓటు వేసినందుకు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మోసపోతున్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసారని అన్నారు. అధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కుటుంబ సభ్యులు తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవాలయ భూమిని రక్షించండి ప్రభు

జెసిబితో చెదును చేస్తున్న దృశ్యం

అమరాపురం ఆగస్టు 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని వి.అగ్రహారం గ్రామ సమీపంలో సుమారు 200 సంవత్సరాల నుండి భూతప్ప దేవస్థానం ఉన్నది. సర్వే నెంబర్ 5783లో సుమారు 4.67 ఎకరాలు భూమి ఈ దేవాలయ ప్రాంగణంలో ఉన్నది. అగ్రహారం గ్రామ పంచాయతీకి పల్లె నిద్ర కార్యక్రమానికి హాజరైన మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విచ్చేసినప్పుడు పురాతన భూతప్ప దేవస్థానానికి ఒక కమ్యూనిటీ భవనం మంజూరు చేయాలని గ్రామ ప్రజలు విన్నవించినట్లు,వెంటనే కమ్యూనిటీ భవనమునకు దేవాలయ ప్రాంగణంలో స్థలాని ఏర్పాటు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసినట్లు గ్రామ ప్రజలు తెలిపారు.అందువలన ఆదివారం దేవస్థానం వద్దకు గ్రామస్తులు పెద్ద ఎత్తున వచ్చి స్థలం పరిశీలన జరుగతుండగా వలస గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు సిజి పరమేష్ అనే వ్యక్తి సర్వే నెంబర్ 5783 లో 4.67 ఎకరాలను నకిలీ పాస్ పుస్తకాలను తీసుకొని దేవస్థానం చుట్టూ ఉన్న భూమిని మరియు పురాతన దేవస్థానంను కూడా ఆక్రమించుకోవడం కోసం రికార్డులు చేసుకున్నట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. కమ్యూనిటీ భవనం కట్టడానికి వీలు లేదని ఈ భూమి నాది అని అక్కడ ఉన్నటువంటి గ్రామస్తులు మీద వాదనకు దిగినట్లు, గ్రామస్తులు తిరగబడడంతో వెళ్లిపోయినాడని కనుక రెవిన్యూ అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి వలస పరమేష్ వద్ద ఉన్న రికార్డులను రద్దుచేసి దేవాలయానికి సంబంధించిన భూమిని రక్షించి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రామ ప్రజలు మరియు మండల క్లస్టర్ కన్వీనర్ అగ్రహారం నవీన్ కుమార్, స్థానిక సర్పంచ్ ధనుంజయ, డీలర్ ఉమేష్ కోరారు.

ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను చంద్రబాబు వెనక్కి తీసుకోవాలి : వైసీపీ నాయకులు

బాబు షూరిటీ మోసం గ్యారంటీ కరపత్రాలు విడుదల చేస్తున్న వైసీపీ నాయకులు

పెనుకొండ ఆగస్టు 10 ప్రభాతవార్త

బాబు ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను వెనక్కి తీసుకోవాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆదేశాల మేరకు మండలంలోని దుద్దేబండ శెట్టిపల్లి రాంపురం వెంకటగిరి పాలెం గ్రామాల లో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్నికలలో బాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చలేకపోయారని ప్రజ లకు వివరించారు. మహిళలు విద్యార్థులు రైతులను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని తెలియజేశారు కార్యక్రమాల్లో మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి పట్టణ కన్వీనర్ నరసింహులు రాష్ట్రవాల్మీకి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పొగాకు రామ చంద్ర మాజీ మండలాధ్యక్షుడు నాగులూరు బాబు సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి మండల వైస్ కన్వీనర్ కురుబవాండ్లపల్లి చెన్నకేశ వులు ఎర్రమంచి నాయకులు పూజారి నాగేంద్ర బొగ్గు నరసింహులు అశోక్ మల్లీ మారుతి నాగరాజు ఈశ్వరప్ప ఆనంద్ బోయ రామంజి రవీంద్రలు పాల్గొన్నారు

వినాయక విగ్రహ ఏర్పాటుకు విరాళం

కట్ల భాషను సన్మానిస్తున్న వీరభద్ర వినాయక సేవా సమితి సభ్యులు

హిందూపురం టౌన్ ఆగస్టు 10 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని డి,బి కాలనీలో వీరభద్ర వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వినాయక విగ్రహ ఏర్పాటుకు ఆదివారం కట్ల భాష పదివేల రూపాయలు విరాళంగా నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరభద్ర వినాయక సేవా సమితి సభ్యులు, లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు ఉదయ్ కుమార్, తదితరులు కట్ల భాషను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చింటూ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ రాష్ట్ర సభ్యులుగా రాము

హిందూపురం ఆగస్టు 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా స్థానిక జనసేన నాయకులు నిమ్మకాయల రాము నియమితులయ్యారు. ఈ మేరకు విజయవాడలో ఆదివారం జరిగిన కమిటీ రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో అయన పాల్గొన్నారు. మాజీ ఎంపీ, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు నూకరాజు గంగరాజు సమక్షంలో పదవీ ప్రమాణం చేశారు.

రాష్ట్ర అధ్యక్షులతో నిమ్మకాయల రాము

హెరిటేజ్ అమ్మేసి పేద కుటుంబాలను దత్తత తీసుకోండి

- సూపర్ సిక్స్ గోవిందా : మాజి మంత్రి ఉషశ్రీ

పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఉషశ్రీ

సోమందేపల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలులో విఫలమైందని,చంద్రబాబు హెరిటేజ్ అమ్మేసి పేదలను దత్తత తీసుకోవాలన్నారు మాజి మంత్రి ఉషశ్రీ, ఎన్నికల హమీలు అమలు చేయడం లో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసారు మాజి మంత్రి ఉషశ్రీ, సోమందేపల్లి మండలం కావేటి నాగేపల్లిలో ఆదివారం రీ కాల్ చంద్రబాబుస్ మ్యానీ ఫెస్టో కార్యక్రమం నిర్వహిం చారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైసిపి అధ్యక్షురాలు,మాజి మంత్రి ఉషశ్రీ హాజరయ్యారు. ఆమెకు గజమాలతో స్వాగతం పలికారు యువ నాయకులు సూర్యప్రతాప్ రెడ్డి,అభిషేక్ రెడ్డి,శంకరరెడ్డి,శ్రీనాథ్ రెడ్డి, మాజి కన్వీనర్ నారాయణరెడ్డి,కన్వీనర్ గజేంద్ర ఆధ్వర్యంలో ఉషశ్రీ గ్రామంలో ఇంటింటా తిరుగుతు ప్రజలతో కూటమి ప్రభుత్వం గురించి అడిగి,వారి సమస్యలు తెలుసుకున్నారు, మీడియా తో మాట్లాడుతు కూటమి ప్రభుత్వం పీ 4 అనే కొత్త పథకం పెట్టిందని,దాని ద్వారా ఉద్యోగులు,సంపన్నులను పేదవారిని దత్తత తీసుకోవాలని చంద్రబాబు వారి పై ఒత్తిడి తెస్తున్నారని, సమయానికి జీతాలు రాక ఇబ్బంది పడుతున్న ఉద్యోగుల పై ఇలా ఒత్తిడి తేవడం ఎంత వరకు న్యాయమని, పేద ప్రజలు,వారి కుటుంబాల పై అంత ప్రేమ ఉంటే చంద్రబాబు హెరిటేజ్ అమ్మేసి పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు,ఎవరు వచ్చిన కడపలో జెబ్బిటిసి ఎన్నికల్లో వైసిపి పార్టి గెలుస్తుందని,కడపగడ్డ జగన్అడ్డా అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతరెడ్డి, సూర్య ప్రతాపరెడ్డి,అభిషేక్ రెడ్డి,శంకర్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,జనార్దన్ రెడ్డి, వెంకటరామిరెడ్డి,ఆనంద్ కుమార్,శంకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ,బాబీ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,జిత్తురెడ్డి, సుదర్శన్ రెడ్డి,చాలకురు లక్ష్మినరసప్ప, కంబాలప్ప, ముద్దపుకుంట కిష్టప్ప,కో ఆప్షన్ మెంబర్ రఫీక్,వైస్ ఎంపిపి వెంకట నారాయణరెడ్డి, కేతగానిచెరువు, బ్రాహ్మణపల్లి, జూలుకుంట గ్రామాల సర్పంచులు రామాంజినేయులు,జీలాన్ ఖాన్,సోము,సోమందేపల్లి మేజర్ పంచాయితి ఉప సర్పంచ్ వేణు,గాజుల శ్రీకాంత్,రవీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సవితమ్మ స్ఫూర్తితో మెగా హెల్త్ క్యాంప్

- 1000 మందికి వైద్య పరీక్షలు,300 మందికి మెరుగైన చికిత్స కోసం రెఫర్

వైద్య పరీక్షలను పర్యవేక్షిస్తున్న మండల టిడిపి నాయకులు

గోరంట్ల ఆగస్టు 10, ప్రభాతవార్త

రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాల లో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మండల నాయకులు నిమ్మల శ్రీధర్ లు ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది,980 మంది వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతుండగా వారికి ఉచిత పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు,అలాగే మెరుగైన చికిత్సల కోసం గుండె సంబంధిత వారికి 18 మంది,మరియు వివిధ రోగాలతో బాధ పడుతుండగా 272 మందికి రెఫర్ చేశారు. ఈ సందర్భంగా గుండె సంబంధిత వ్యాధులు మరియు స్త్రీల సంబంధిత విభాగం,కీళ్ల నొప్పుల వ్యాధులు,కంటి సంబంధ వ్యాధులు తదితర రోగాల కోసం ఆయా వైద్య నిపుణులు డాక్టర్ హరికృష్ణ,నాగ రాజు,మితిలేష్ రెడ్డి,తో పాటు తదితర వైద్య బృందం హాజరై రోగులకు పరీక్షలు నిర్వహించారు. అలాగే మెగా వైద్య శిబిరం నిర్వహించేందుకు కృషి చేసిన నిమ్మల శ్రీధర్‌ను మాజీ జడ్పీటీసీ శ్రీనివాసులు సత్కరించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఎంపీడీఓ నరేంద్ర కుమార్, మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్,ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ,జనసేన సంతోష్,గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, సర్పంచ్ నాగే నాయక్, భాస్కర్ రెడ్డి, పచ్చ అశోక్ కుమార్, నిడిమామిడి ,శ్రీనివాసులు, నాగేంద్ర, జయరామ్, నరసింహులు, లక్ష్మీ నరసు, గంగం పల్లి సుబహాన్, రోహిత్, రుద్ర, వెంకటేష్, త్యాగరాజు, రమేష్, తిరుపాల్, సింగిల్ విండో అధ్యక్షులు చందమూరి గోపాల్ రెడ్డి, బెల్లాల చెరువు చంద్ర, డైరెక్టర్ నబీ రసూల్, దేవర కొండ ఉమా శంకర్,పాయల రమణ, శివశంకర్ రెడ్డి,రవిమోహన్, కురుబ మల్లికార్జున, మనోహర్,ప్రసాద్, కట్టుబడి అంజి,బాబుల్ రెడ్డి, కురబ మహేంద్ర, మల్లి కార్జున,రవి నాయక్, హరి ప్రసాద్, సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఇంట్లో చోరీ

గోరంట్ల ఆగస్టు 10 ప్రభాతవార్త

బీరువాను ధ్వంసం చేసిన దుండగులు

గోరంట్ల పట్టణంలో శనివారం రాత్రిలో దొంగలు పడి నగదు బంగారం ఎత్తు కలిగిన సంఘటన చోటుచేసుకుంది, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాముదుర్తి కే.చలపతి చంద్రశేఖర్ థియేటర్ వెనుక ప్రాంతంలో గల కొత్త బస్టాండ్ కు వెళ్లే దారిలో కాపురం ఉంటున్నారు, అయితే ఆయన కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్ర కు వెళ్ళడంతో ఇంటికి తాళాలు వేశారు,దీనిని గమనించిన దుండగులు శనివారం రాత్రి లో ఇంటికి తాళాలు పగుల కొట్టి లోపలికి వెళ్ళి బీరువాను పగుల కొట్టి దాదాపు 10 లక్షల నగదు మరియు 16 తులాల బంగారు నగలను ఎత్తుకెళ్లినట్లు ఎత్తుకెళ్లారు, చుట్టు పక్కల వారు తలుపులు తెరిచి ఉంచడంతో వారికి సమాచారం అందించారు,దీంతో అర్థాంతరంగా విహార యాత్ర ను ముగించుకొని హుటాహుటిన గోరంట్ల కు చేరుకొని చోరీ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు, అయితే చోరీ జరిగిన సంఘటన లో భాగంగా క్లూస్ టీమ్ తో పాటు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉషశ్రీ చరణ్‌కి రక్షాబంధన్ శుభాకాంక్షలు

సోమందేపల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త

మహిళ నాయకురాలు, మాజీ మంత్రి, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ అక్క కి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసి, స్వీట్ తినిపించిన మండల జడ్పిటిసి డీ.డి. అశోక్ కుమార్, యువ నాయకుడు మహేష్ రెడ్డి తదితరులు.

మాజీమంత్రికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పిటిసి డిసి అశోక్.

ఉషశ్రీని సన్మానించిన హనుమంతరెడ్డి

మాజీ మంత్రి సన్మానిస్తున్న హనుమంత రెడ్డి కుటుంబం

సోమందేపల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త

మండలంలోని కావేటినాగేపల్లిలో మాజీ మంత్రి ఉషశ్రీ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా సీనియర్ రాజకీయ నాయకులు హనుమంతరెడ్డి ఇంటికి వెళ్ళారు ఉషశ్రీ,ఇందులో భాగంగా హనుమంతరెడ్డి కుటుంబ సభ్యులు ఆమెను శాలువాతో సన్మానించి,పూల మాల వేసారు, అనంతరం పసుపు కుంకు మతో ఉషశ్రీకి స్వాగతం పలికారు, హనుమంతరెడ్డి ఇంటిలో తేనెళ్లు స్వీకరించి, ఆయనతో ముచ్చటించారు. ఆమె వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

చిన్న పత్రికల జిల్లా నూతన కమిటీ ఏర్పాటు

నూతనంగా ఏర్పడిన చిన్న పత్రికల కార్యవర్గ సభ్యులు

పుట్టపర్తి టౌన్, ఆగస్టు 10, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లాలోని చిన్న పత్రికల ఎడిటర్స్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం పుట్టపర్తి ఒయాసిస్ హోటల్ నందు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి బాబు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జివి.నారాయణ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వారు మాట్లాడుతూ పెద్ద మీడియా,చిన్న మీడియా అను తారతమ్యం లేకుండా అందరూ కలిసికట్టుగా ఏకతాటిపై నడవాలని పిలుపునిచ్చారు. ఈ చిన్న పత్రికల యూనియన్ ద్వారా అందరూ ఐకమత్యంతో ఉంటే జిల్లాలో జర్నలిస్టులకు దక్కాల్సిన హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్న పత్రికల ఎడిటర్స్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా గౌరవ అధ్యక్షులుగా కొట్లపల్లి బాబా ,గౌరవ సలహాదారుడు గోవిందప్ప, జిల్లా అధ్యక్షుడు బీరే ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి గా యూఎస్.రాజు మరియు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లాలోని చిన్న పత్రికా సంపాదకులు పాల్గొన్నారు.

ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్

ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహిస్తున్న దృశ్యం

రామగిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త

పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరుపున రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ, యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ సహకారంతో, హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య ఆధ్వర్యంలో, కుంటిమద్ది గ్రామ ప్రజల సహకారంతో, కర్నూల్ అమ్లియో హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మారుతీ ప్రసాద్, తెలుగుయువత అధ్యక్షుడు బ్రహ్మ, చలపతి, రఘు రాములు, ఆనంద్, కమతం కిష్టప్ప, లింగమయ్య, బోయ కుల్లాయప్ప పాల్వాయి తిరుపాల్, చంద్రప్ప, గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అదును దాటిన తర్వాత పదును

ఖరీఫ్ పంటకు ఉపయోగపడని వర్షాలు

ఆత్మకూరు చెరువుకి చేరిన వర్షపు నీరు

తాడిమర్రి ఆగస్టు 10 (ప్రభాతవార్త) మండల

వ్యాప్తంగా గత ఐదు రోజుల నుండి వర్షంసమృద్ధిగా కురుస్తోంది. శనివారం మండలంలో 47.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో మండలంలోని అనేక గ్రామాలలో చెరువులు, కుంటలకు వర్షపు నీరు చేరింది. ఆత్మకూరు గ్రామంలో చెరువుకు నీరు సమృద్ధిగా చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల బోరు బావుల్లో నీరు పుష్కలంగా లభిస్తాయని పంటలు సాగు చేసుకునేందుకు రైతులకు మంచి అవకాశం లభించిందని హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ జన్మదిన వేడుకలు

జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న మండల బిజెపి నాయకులు

తాడిమర్రి ఆగస్టు 10 (ప్రభాతవార్త)

మండల కేంద్రములో ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు వి వి ఎన్ మాధవ్ 51 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ దేవర రామ్మోహన్, నియోజకవర్గ కన్వీనర్ గంగలకుంట గోపాల్ రెడ్డి తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వి వి ఎన్ మాధవ్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఆర్వేటిఆనంద్, భాస్కర్ నాయుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోతలయ్య, మాజీ మండల అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు అనుగుత్తి రమణ, చింతల వన్నూరు రెడ్డి, ఏటుకూరి నాయుడు, నిడిగిల్లు మాజీ సర్పంచ్ గోనుగుంట్ల వెంకట నాయుడు, సదాశివుడు, గొంగటి రమేష్, చంద్రబాబు నాయుడు, బిల్లే చంద్రమోహన్,సురేంద్ర, రాజశేఖర్ నాయుడు, పెద్దన్న, కొంక నాగేంద్ర, రామాంజనేయులు, పెద్ద ఎత్తున బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు

సాధుచెట్టి సంఘం నూతన అధ్యక్షులుగా మంగేష్

ప్రసంగిస్తున్న కొత్త అధ్యక్షులు మంగేష్

హాజరైన సాధుచెట్టి కులస్తులు

హిందూపురం ఆగస్టు 10 ప్రభాతవార్త

హిందూపురం సాధుచెట్టి సంఘం నూతన అధ్యక్షులుగా ఎస్. మంగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక శ్రీ మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ లో సాదుచెట్టి కులస్తుల సంఘం సమావేశం ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు మంగేష్ కొంతకాలంగా కుల సంఘం అధ్యక్ష పదవి కోసం చేసిన ప్రయత్నాలు ఎట్టకేలకు సఫలీకృతమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పేద విద్యార్థుల చదువు కోసం చేయూత అందిస్తామన్నారు. అదేవిధంగా పేదల వివాహాలకు కూడా ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. కుల సంఘం అభివృద్ధి, సమాజ హిత కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం పలువురు సంఘం నాయకులు ప్రసంగించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీ ప్రతినిధులు వీరే.. ఉపాధ్యక్షులుగా భాస్కర్, మునిరాజ్, కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి ఎం.ఎస్. శ్రీధర్, సంయుక్త కార్యదర్శిగా వినయ్ కుమార్, డైరెక్టర్లు టివి ఆంజనే యులు, జిసి సురేష్, టీవీ బాలాజీ, బిజెపి శంకర్, రాజేష్, నారాయణ స్వామి లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు మంగేష్ ను సలహా మండ లి సీనియర్ నాయకులు, కార్యవర్గ సభ్యులు, డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు.

ఆయిల్ ట్యాంకర్, ద్విచక్ర వాహనం ఢీ

- ఒకరు మృతి,మరో ఇద్దరికి తీవ్ర గాయాలు....
- సంఘటన స్థలాన్ని సందర్శించినటిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, నిమ్మల శ్రీధర్.

గోరంట్ల ఆగస్టు 10 ప్రభాతవార్త

ఆల్ ట్యాంకర్ తో పాటు ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో అక్కడికక్కడే ఒకరు మృతిచెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది,పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల మండలంలోని బూదిలివాండ్లపల్లి గ్రామానికి చెందిన మహేంద్ర,కార్తీక్, శ్రీనివాసులు ముగ్గురు కలసి పల్సర్ ద్విచక్రవాహం లో వెళ్తుండగా మండలంలోని రెడ్డి చెరువు కట్ట వద్దకు వెళ్లగానే కదిరి వైపు నుండి ఆయిల్ ట్యాంకర్ తో గోరంట్లవైపు వెళుతున్న వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే శంకరప్ప కుమారుడు మహేంద్ర(21) మృతి చెందాడు అలాగే కార్తీక్ (25) శ్రీనివాసులు(23) అను యువకులు తీవ్రంగా గాయపడగా వెంటనే క్షతగాత్రులను గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఇరువురి పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ..క్షతగాత్రులకు పరామర్శ.. గోరంట్ల మండలంలోని రెడ్డి చెరువు కట్ట వద్ద ఆయిల్ ట్యాంకర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటనను తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా స్థానాలు బాలకృష్ణ చౌదరి, టిడిపి మండల యువ నాయకులు నిమ్మల శ్రీధర్ తో పాటు తదితరులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు అలాగే ఆసుపత్రికి వెంటనే చేర్పించి, మెరుగైన చికిత్సలు అందించాలని వైద్య అధికారులను కోరారు.

ఈ నెల 12న విద్యుత్ అదాలత్

హిందూపురం టౌన్ ఆగస్టు 10 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని విద్యుత్ సబ్స్టేషన్ నందు రేపు కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రా సెల్ ఫోరం ఆధ్వర్యంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు హిందూపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ తెలిపారు. హిందూపురం మున్సిపాలిటీ, రూరల్, మడకశిర, పెనుకొండ, పరిధిలోని 12 మండలాలు, పరిగి, లేపాక్షి, చిలమత్తూరు, తదితర మండలాల వినియోగదారులు సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక అదాలకు నిర్వహిస్తున్నామని శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అదాలత్ లో సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యులు మధు కుమార్, ఇండిపెండెంట్ సభ్యులు విజయలక్ష్మి, సూపరిండెంట్, సంపత్ కుమార్, డిస్కం అధికారులు పాల్గొంటారని తెలిపారు.

15 నుండి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

అమరాపురం ఆగస్టు 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని తమ్మడేపల్లి గొల్లహట్

రైతుల సంక్షేమానికి భరోసా కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి

శింగనమల, ఆగస్టు 10 ప్రభాతవార్త

.ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు రూ.6వేలు వార్షి సహాయం, దేశం మొత్తం మీద 3.7 లక్షల కోట్లు రాష్ట్రంలో 17వేలు కోట్లు పంపిణీ చేసి రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఇంటింటికీపోయి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి కరపత్రాలను పంచిపెట్టారు. ఈ 11 సంవత్సరాల కేంద్ర ప్రభుత్వ పరిపాలనలో పేదలకు సేవ అనగారిన వర్గాలకు గౌరవం, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా దేశంలో 81 కోట్ల మందికిపైగా రాష్ట్రంలో 2.68 కోట్లకుపైగా లబ్దిదారులకు ఉచితంగా బియ్యం అందుతున్నాయని, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా దేశంలో 4 కోట్ల కుపైగా ఇళ్లు నిర్మించబడ్డాయి, రాష్ట్రంలో 23.5 లక్షల ఇళ్లు మంజూరు చేయబడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓబులేసు యాదవ్, మానవతి వెంకటయ్య, మల్లెల శ్రీనివాసులు, గుజ్జల యువరాజు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీ చేస్తున్న బిజెపి నేతలు

ఉపాధ్యాయ సమస్యలపై మరియు విద్యారంగ పరిరక్షణకై పోరాడే ఏకైక సంఘం - యుటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కార్యాలయంలో సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, ఈశ్వరయ్య గార్లు సంయుక్తంగా యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1974 ఆగస్టు 10న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపించడం జరిగింది. ఈరోజు 52వ యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఆనాటి నుండి ఇప్పటివరకు అనేక ఉద్యమాలలో పాల్గొని, విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యలు పట్ల నిరంతరం పోరాటాలు చేస్తూ, అనేక సౌకర్యాలను సాధించిన సంఘంగా, రాష్ట్రంలో లక్ష సభ్యత్వం కలిగిన ఏకైక సంఘం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అని తెలియజేశారు. బదిలీలు, ప్రమోషన్లు జరిగి మూడు నెలలు కావస్తున్న వారికి ఇంత వరకు జీతాలు చెల్లించలేదని, వెంటనే వారికి పొజిషన్ ఐడీలు క్రియేట్ చేసి సకాలంలో జీతాలు అందించాలని డిమాండ్ చేశారు. మాజీ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాక ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏ లను, పిఆర్సి అరియర్స్ ను, నూతన పి ఆర్ సి కమిటీ వేసి, మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో సీనియర్ నాయకులు కె.నాగేంద్ర, గంగాధర, వెంకటనాయుడు, ఓబుళపతి, రోగప్ప, శ్రీనివాసులు, కృష్ణయ్య, ముతాయలప్ప, రమేష్ , రామ్మూర్తి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న యుటిఎఫ్ నేతలు

బీసీ కులాల మధ్య చిచ్చుపెట్టడం సరికాదు
- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు

అనంతపురం కల్చరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త

బీసీ కులాల మధ్య మంత్రి నారా లోకేష్ చిచ్చుపెట్టేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..

చేనేత జాతీయ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడిన తీరు సరికాదని, పద్మశాలి సోదరులకు రెండు కుల వృత్తులు ఉంటాయని, ఒకటి చేనేత.. రెండోది స్వర్ణకార వృత్తి అని పేర్కొనడం సబబు కాదన్నారు. స్వర్ణకార వృత్తి కేవలం విశ్వబ్రాహ్మణులకు మాత్రమే సొంతమన్నారు. మంగళగిరిలోని చేనేత అభివృద్ధి కోసం ఆయన తీసుకునే నిర్ణయాలను తాము స్వాగతిస్తామని, కానీ మా చేతివృత్తి అయిన స్వర్ణకార వృత్తిని వారికి అంట గట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ దేశ సంస్కృతి, సాంప్రదాయాలతో పరిడవిల్లాడానికి మూలమైన విశ్వబ్రాహ్మణుల మనో భావాలతో ఆడుకోవద్దన్నారు. గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి స్వర్ణ వృత్తి మాదేనని, ఆ గౌరవం కూడా తమదేనని విన్నవించిన విషయాన్ని గుర్తు చేశారు. కేవలం తమ స్వార్థ రాజకీయ ఉనికి కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కుల వృత్తి గురించి మాట్లాడే హక్కు మంత్రి లోకేష్‌కు లేదన్నారు. విశ్వబ్రాహ్మణుల ఆత్మగౌరవం దెబ్బ తీసేలా మంత్రి లోకేష్ మాట్లాడిన తీరును తాము ఖండిస్తున్నామన్నారు. వెంటనే విశ్వబ్రాహ్మణులకు మంత్రి నారా లోకేష్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

భాస్కర్‌బాబు

మోసం చేయడమే చంద్రబాబు నైజంమైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్

అనంతపురం సిటీ.ఆగస్ట్ 10.ప్రభాతవార్త.

ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడం అధికారం లోకి రాగానే హామీలు విస్మరించి ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు నాయుడు నైజమని మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్ విమర్శించారు.బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నగరంలోని 29వ డివిజన్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు, స్థానిక కార్పొరేటర్ మొఘల్ సైఫుల్లా బేగ్ ఆధ్వర్యంలో క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమానికి ప్రజల నుండి అడుగడుగునా అపూర్వ ఆదరణ లభిస్తోందన్నారు.ఏ ఇంటికి వెళ్లినా సూపర్ సిక్స్ పథకాలంటూ మోసం చేశారని చెపుతున్నారన్నారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతులకు ఏ ఒక్క పంటకు నష్ట పరిహారం చెల్లించలేని చేతకాని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులేసు , నియోజకవర్గ మైనారిటీ కార్యదర్శి షేక్ జావీద్ నాయకులు హుస్సేన్ పీరా, శల్మియా, ఆది నారాయణరెడ్డి, జాకీర్, అకీబ్, మనోజ్, నకీబ్, తదితరులు పాల్గొన్నారు .

ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న సైఫుల్లా బేగ్

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డేగల

శింగనమల, ఆగస్టు 10 ప్రభాతవార్త

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ జన్మ దినం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి, పూలబొకేను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట టిడిపి నాయకులు ఇస్మాయిల్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో
- వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పూలప్రసాద్

శింగనమల, ఆగస్టు 10 ప్రభాతవార్త

నేడు రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ పూల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్, వైఎస్ఆర్‌సిపి జిల్లా నాయకులు హాజరవుతారని ఎంపిపి, వైస్ ఎంపిపిలు, జడ్పిటిసి సర్పంచులు, ఎంపిటిసిలు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

పూల ప్రసాద్

కలకలం రేపుతున్న చిరుతల సంచారం

కూడేరు, ఆగస్టు 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని కలగళ్ల, అంతరగంగ, నాగిరెడ్డిపల్లి, ఇప్పేరు, అరవకూరు, కమ్మూరు గ్రామాల సమీప ఫారెస్ట్ అడవులలో గ్రామాల సమీపం లోని కొండలు దట్టమైన చోట చిరుతపులుల సంచారం కలకలం సృష్టిస్తున్నాయని, ఆయా గ్రామాల ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. కమ్మూరు గ్రామం నుండి గాలిమరలకు వెళ్లే దారిలో ఉన్న కొండ వైపు కుక్కల్ని ఎత్తుకెళ్లి చంపి తినిన విషయం తెలియవచ్చింది. చిరుతల సంచారం వార్త తెలుసుకున్న స్థానికులు పొలాల్లోకి వెళ్లాలంటేనే తీవ్రంగా భయపడుతున్నట్లు చెబుతున్నారు.అటవీ అధికారులు స్పందించి చిరుతల బారి నుండి కాపాడాలని, గ్రామాలలోని ప్రజలకు మనోధైర్యం నింపాలని జిల్లా అటవీ అధికారులను మండల అటవీ అధికారులను కోరుకుంటున్నారు.

కమ్మూరు గ్రామాల ఫారెస్ట్ పరిధిలో సంచరిస్తున్న చిరుత పులి

కనువిందు చేస్తున్న ఆలూరుకోన జలపాతాలు

జలపాతాలు ఉధృతంగా ప్రవహిస్తున్న దృశ్యం

తాడిపత్రిరూరల్ ఆగస్టు 10 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోన జలపాతాలు కనువిందు చేస్తున్నాయి. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కోనలో వున్న రెండు జలపాతాలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా వర్షాభావ పరిస్థితుల కారణంగా అరకొరగా ప్రవహిస్తున్న జలపాతం భారీ వర్షం కారణంగా పరవళ్లు తొక్కుతున్నాయి. విషయం తెలుసుకున్న భక్తులు ఆలూరుకోనకు చేరుకుని ఉధృతంగా ప్రవహిస్తున్న జలపాతాలను సందర్శించి పులకించిపోతున్నారు.

చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ ఆదేశాలతో రౌడీషీటర్లు, తదితర నేర చరిత్ర కల్గిన వారికి ఆయా పోలీసుల కౌన్సెలింగ్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 10 ప్రభాతవార్త జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లు పరిధిల్లో రౌడీషీటర్లు, పాత నేరస్తులు, చెడునడవడిక కలిగిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని... ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఎక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు. పోలీసు వారి ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజా శాంతికి భంగం కలిగిస్తే రౌడీషీటర్లపై చట్టపరమైన మరింత కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానితుల కదలికలను పోలీసు శాఖ ఎల్లవేళ దూరగమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతోందని... నేర ప్రవృత్తి విడనాడాలి అని సూచించారు. చట్టవ్యతిరేక, అసాంఘిక, కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పాత నేరస్తులకు కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా దాసరి ఆదినారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలో ఆర్ఆండ్‌బి గెస్ట్ హౌస్ ఆర్ఇ ఎఫ్ ఎపి 43/2020 రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాయలసీమ జోన్ అధ్యక్షుడిగా దాసరి ఆదినారాయణని, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్ రామచంద్ర ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దాసరి ఆదినారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తూ రిజర్వేషన్ ఉద్యోగుల సమస్యలు పట్ల అంకితభావంతో, నిజాయితీగా, ధైర్యంగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. దాసరి నారాయణ అనంతపూర్ నగరపాలక సంస్థలోని వెల్ఫేర్ సెక్రెటరీగా విధులు నిర్వర్తిస్తున్నాడు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ ఎండి నాగభూషణం, రిజర్వేషన్ సాధికార పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ ఉజ్వల్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

నియామక పత్రం అందుకుంటున్న దృశ్యం

నిందితునిపై ఫోక్సో కేసు నమోదు

తనకల్లు, ఆగస్టు 10 ప్రభాతవార్త

ఓ మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితునిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఈ నెల 5వతేదీన తనకల్లు మండల కేంద్రంలోని కెజిబివి హాస్టల్‌లో విద్యను అభ్యసిస్తున్న మైనర్ బాలికకు ఆమె అక్క భర్త అయిన విజయభాస్కర్ మాయమాటలు చెప్పి మోటర్‌సైకిల్‌పై హాస్టల్ నుండి తీసుకెళ్లాడన్నారు. దీంతో బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు తనకల్లు పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరపడం జరిగిందన్నారు. ఈ నెల 9వతేదీన ఆ బాలిక ఇంటికి తిరిగి వచ్చి తనను నిందితుడు హైదరాబాద్‌లో లాడ్జ్‌లో నిర్బంధించి బలవంతంగా శారీరకంగా దాడి చేసినట్లు వెల్లడించిందన్నారు. దీంతో నిందితునిపై ఫోక్సో చట్టం, బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితుని కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

పరిస్కారానికి నోచుకోని దళితుల సమస్యలు
- అధ్వాన్నంగా మారిన దళితుల శ్మశాన వాటిక రహదారి

ఆత్మకూరు ఆగస్టు 10: ప్రభాతవార్త

భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దళితుల సమస్యలు మాత్రం పరిస్కారానికి నోచుకోకపోగా వారంతా అభివృద్ధికి ఆమడ దూరంలోనే మగ్గుతుండటం విడ్డూరంగా మారుతోంది. మండల కేంద్రమైన ఆత్మకూరులో దళితుల శ్మశాన వాటికకు సరైన రహదారి లేకపోగా అధ్వాన్నంగా మారటంతో దళితుల్లో ఎవరైన మరణించినప్పుడు ఖననం చేసే క్రమంలో ఆవర్గాలు అనేక ఇబ్బందులు గురవుతున్నారు. పట్టణానికి చెందిన గ్రామపంచాయతీ వార్డు మెంబర్ అనారోగ్యంతో మృతి చెందటం మృతదేహాన్ని ఖననం చేసేందుకు వెళ్ళిన వారంతా ముళ్లపొదలు అల్లుకుపోయి బురదమయమైన రహదారి గుండా వెళ్ళాల్సిన దుస్థితి నెలకొనటమే అందుకు నిదర్శనం. ఎన్ని కల్లో అనేక హామీలను గుప్పిస్తున్న రాజకీయ పార్టీలు గెలిచిన పార్టీ అధికారాన్ని చెపట్టడం ఓడిన పార్టీ ప్రతి పక్షంగా మారిపోయి విమర్శలు చేసుకోవటంలో కాలాన్ని వెళ్ళదీస్తున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ధరకే సంక్షేమం అంటూ పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ దళితుల కాలనీల్లో మాత్రం సౌకర్యాలు కరువై అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారవుతుండటం శ్మశాన వాటికలు మోలిక సదుపాయాలు కరువవ్వటంతో దయనీయ పరిస్థితులు దాపురిస్తుం డటం ద్వార దళితులంతా ఎలాగోలా కాలాన్ని వెళ్ళదీస్తున్నారని ఆవర్గాలు వాపోతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మండల కేంద్రంలోని దళితుల శ్మశాన వాటికకు రహదారికి ఏర్పాటు చేయించి మోలిక సదుపాయల కల్పనకు చర్యలు చేపడుతూనే గ్రామీణ ప్రాంతాల్లో దళితుల కాలనీల అభివృద్ధికి ప్రత్యేక నిదులను మంజూరు చూసి వారంతా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రణాలికలు రూపొందించాల్సిన అవసరం ఎంతైనావుందని దళిత సంఘాలు, దళితులు కోరుతున్నారు.

శవాన్ని స్మశానానికి ట్రాక్టర్లలో తీసుకెళుతున్న దృశ్యం

రోడ్డుపై నిలిచిన మురికి నీరు

భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరులపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలి
- మీడియా సమావేశంలో రాజశేఖర్‌బాబు

కదిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త

తిరుపతిలో దళిత యువకుడు పవన్‌పై దాడి చేసిన భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుల మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజశేఖర్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి నాయకులకు దళితులు అంటే చిన్న చూపు ఉందని వాళ్ల పెత్తందారి తత్వాన్ని చూపించుకోవడం కోసం దళితుల్ని బలిపశువులుగా వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘ విద్రోహకర శక్తులను పరామర్శించడానికి ఉన్న ఉత్సాహం దళితులను నామమాత్రం పలకరించడానికి ఉండదని గత ప్రభుత్వ పాలనలో దళితుల మీదే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసిన మూర్కులు ఉన్నారంటే అది వైఎస్ఆర్‌సిపి నేనని ఆ ప్రభుత్వంలో అధిక శాతం దళితుల మీద హత్యలు, అత్యాచారాలు చేసి నా కూడా వారిని వెనుకేసుకు రావడం జగన్‌కే దక్కిందన్నారు. మళ్లీ నేను దళితులకు మేనమామ అంటూ చెప్పుకోవడం ఆయనకే చెల్లిందన్నారు. దళితుల మీద దౌర్జన్యాలు చేసిన వారిపై కూటమి ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకుంటుందని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రామాంజినేయులు, మధు, పిచ్చల రామచంద్ర, మారుతి, రెడ్డప్ప, మాజీ టిడిపి కౌన్సిలర్ చంద్రశేఖర్, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరామ్‌లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్‌బాబు

ఘనంగా 52వ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కదిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త

52వ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం స్థానిక మండల వనరుల కేంద్ర ప్రాంగణంలో ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మధుసూధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, కార్యదర్శి తాహీర్ వలి, సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు గౌస్ ఖాన్‌లు హాజరయ్యారు. ముందుగా యుటిఎఫ్ జెండాను గౌస్‌ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. 1974 ఆగస్టు 10న స్థాపించిన అధ్యాయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే మూడు సిద్దాంతాలతో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ముందుకు సాగుతోందని విద్యా రంగ పరిష్కారం కోసం రాజీలేని ఐక్య పోరాటాలు చేస్తూ హక్కుల సాధన కోసం ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటూ నిక్కచ్చికంగా ఉద్యమనాయకులు మైనేని అప్పారి, చెన్నుపాటి, దాచూరి రామిరెడ్డి చూపిన దారిలో ముందుకు పోతున్నామన్నారు. ప్రభుత్వాలు మారినా విద్యా రంగం పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి అంతకంతకు పెరుగుతూ పోతోందని, పేద విద్యార్థులకు ఉచిత విద్యను దూరం చేసే కుట్ర జరుగుతోందన్నారు. విద్యా హక్కు చట్టాన్ని తూట్లు పొడుస్తూ వింత పోకడాలకు పాలకులు, అధికారులు దారులు తెరుస్తున్నారని విమరర్శించారు. చర్చల ద్వారా ఎటువంటి సమస్యలు పరిష్కారం కావని ప్రభుత్వం కంటి తుడుపు చర్యలకు అవకాశం ఇస్తోందని విద్యా రంగ పరిరక్షణ, ఉద్యమాల ద్వారా సాధ్యమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

నూతన గృహంలో కరెంట్ సామాన్లు చోరీకి పాల్పడ్డ గుర్తు తెలియని దుండగులు

నల్లచెరువు ఆగస్టు 10 ప్రభతవార్త. నల్లచెరువు మండలం కేంద్రంలోని గీతా మందిరం ప్రక్కన బుక్కే గంగరాజు నాయక్ నూతనంగా నిర్మిస్తున్న ఇల్లు కు కావలసిన సామాగ్రి అక్కడే ఉంచడంతో గుర్తుతెలియని దుండగులు శనివారం రాత్రి సమయంలో తలుపులు పగలగొట్టి చోరీకి పాల్పడి విద్యుత్ సామాన్లు వివిధ పరికరాలన్నీ గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడి ఎత్తుకెళ్లారని గంగరాజు నాయక్ తెలిపారు

బాధితులు తెలిపిన వివరాల మేరకు సుమారు 70, వేల రూపాయలు విలువచేసే సామాన్లను దొంగలిం చారని. అప్పులు చేసి నూతన ఇల్లు కోసం కదిరి నుండి తెచ్చామని తొలిత ఇలా జరగడం చాలా బాధాకరమని దిగ్భ్రాంతకు గురయ్యాడు ఎ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటన స్థలాని కి పోలీసులు చేరు కుని ఇంటిలోని చోరీకి గల పరిశీలన చేపట్టి బాధి తులు తెలిపిన చోరీకి గల కంప్లెంటు పై కేసు నమోదు చేస్తున్నారు.



తలుపులు పగలగొట్టి ఇంటిలోని సామాన్లు తీసుకెళ్లిన గుర్తు తెలియని దుండగులు

భారీ వర్షంతో పొంగిపొర్లిన వాగులు, వంకలు
- కోతకు గురైన రహదారి - నిలిచిపోయిన రాకపోకలు

తాడిపత్రిటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. తాడిపత్రి నుండి నంద్యాలకు వెళ్లే 544డి జాతీయ రహదారి కోతకు గురికావడంతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. దీంతో తాడిపత్రి - బనగానపల్లెకు వెళ్లే వాహన రాకపోకలు నిలిచిపోవడం తో ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

కోతకు గురైన రహదారి

భారీ వర్షానికి కూలి ఇళ్లు

పెద్దపప్పూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం పసులూరు కొట్టాలపల్లిలో ఎస్సి కాలనీలోని మాతాకు నల్లమ్మకు చెందిన ఇళ్లు శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కూలిపోయింది. ఇళ్లు కూలిపోయే సమయానికి మాతాకు నల్లమ్మ ఇంటిలో లేకపోవడంతో ప్రాణాప్రాయం తప్పింది. ఇళ్లు కూలడంతో లోపల వున్న నిత్యావసర వస్తువులతో పాటు మొత్తం ధ్వంసమై నష్టం వాటిల్లిందని బాధితురాలు మాతాకు నల్లమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం తనను కరుణించి సహాయం అందించాలని ఆమె కోరుతోంది.

కూలిన ఇళ్లు

వివాహ వేడుకలకు హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని రవితేజ ఫంక్షన్ హాల్, ఎస్ఎల్ఎన్ ఫంక్షన్‌హాల్, పద్మావతి ఫంక్షన్‌హాల్, అలాగే రూరల్ పరిధిలోని ఆంధ్రనాంచారమ్మ ఫంక్షన్‌హాల్ ఆదివారం జరిగిన వివాహవేడుకలకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

వధూవరులతో రమేష్‌రెడ్డి

వెనుకబడిన తరగతుల కుల సర్వేకు ఆధార్‌ను లింక్ చేయండి : అనంత నాయక్

బళ్లారి, ఆగస్టు10(ప్రభాతవార్త): వెనుకబడిన తరగతుల ఆర్థిక, సామాజిక, విద్యా స్థిత

04ATP10_04ATP10.qxd 10-08-2025 PM 11:05 Page 1

13మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

- రాప్తాడు నియోజకవర్గంలో మొత్తం 34మందికి 20లక్షలు మంజూరు

- వెంకటాపురంలో శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ పెద్దమ్మ అమ్మవారి ఆలయాల నిర్మాణానికి భూమి పూజ

- ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తో కలిసి ఆలయాలకు భూమి పూజ

భూమిపూజ చేస్తున్న దృశ్యం, సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

రామగిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలో 34 మందికి 20 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలోని తన క్యాం పు కార్యాలయంలో ఆదివారం రామగిరి, కనగానపల్లి, చెన్నేకొ త్తపల్లి మండలాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజే శారు. మొత్తం 13 మందికి 6లక్షల 40వేల రూపాయలు మంజూ రైంది. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటా ల సునీత తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞత లు తెలి పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజ కవర్గంలో గతంలో ఎప్పుడు లేని విధంగా సీఎంఆర్ఎఫ్ కిం ద సాయం అందిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది ఆరోగ్యశ్రీ వర్తించక ప్రైవేట్ ఆసుపత్రిల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంటున్నారన్నారు. ఇలాంటి వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ ఎఫ్ ద్వారా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాప్తాడు నియోజ కవం గంలో చాలామందికి ఈ విధంగా సాయం అందిందన్నారు. పేదల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం డబ్బు చూడటం లేదని, కష్టం ఉందంటే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందిస్తున్నారన్నారు. ఆయనకు రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేశా రు. ఆలయాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, పరి టాల శ్రీరామ్‌లు తన స్వగ్రామమైన రామగిరి మండలం వెంకటాపురంలో ఆలయాల నిర్మా ణానికి భూమి పూజలు చేశారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇ న్చార్జి పరిటాల శ్రీరామ్‌తో కలిసి బీసీ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎస్సీ కాలనీలో శ్రీ పెద్దమ్మ అమ్మవారి ఆలయానికి కూడా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆల యాలకు భూమి పూజ కార్యక్రమంతో గ్రామంలో ఒక పండుగ వాతా వరణం కనిపించింది. గ్రామంలో ఎప్పటి నుంచో శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ పెద్దమ్మ అమ్మవారి ఆలయాల నిర్మాణం చేయాలని నిర్ణయించామని, ఇన్ని రోజులకు ఇది సాకారం అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఎమ్మె ల్యే సునీత అన్నారు. గ్రామస్తుల సహకారంతో వీలైనంత త్వరగా ఈ ఆలయాల నిర్మాణం పూర్తి చేస్తామని ఆమె తెలిపారు.

ప్రజల మధ్యలో ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు

పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి నాయకులు

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 10 ప్రభాతవార్త

అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి వెంకట ప్రసాద్ పుట్టి నరోజు వేడుకలు అనంతపురం నగరంలో ప్రజల మధ్యలో ఘన ంగా నిర్వహించారు. తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండ పునాటి రమేష్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, బీసీ సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, టిడిపి నాయకుడు రూపనగుడి రవి రాయల్ అధ్యర్యంలో నగరం లో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. నగరంలో పలు అనాథ ఆశ్రమాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్య క్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గ పాటి ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఈ సేవా కార్యక్రమాలు చేస్తు న్నట్టు పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవిం చాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. అనంతపురం నియోజకవర్గ అభి వృద్ధి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తోనే సాధ్య మన్నారు. అనంతపురం ప్రజల ఎన్నో ఏళ్ల సమస్య అయిన డంపింగ్ యార్డు కు పరిష్కారం చూపారన్నారు. రానున్న రోజు ల్లో అనంతపురం నగరం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుం దన్నారు. ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ను గజమాలతో సత్కరిస్తున్న వైనం

పక్కదారి పట్టిన పేదల బియ్యం స్వాధీనం

ః మిల్లుతో పాటు మిగిలిన బియ్యం కూడా జప్తు ః పట్టింపులేని స్థానిక పోలీసులు..ప్రత్యేక బృందం దాడులు

యాడికి(తాడిపత్రి), ఆగస్టు 10, ప్రభాతవార్తః

రాయలచెరువు-యాడికి మధ్యన ఉన్న అద్దరోడ్డు కూడలి సమీపంలోని రైసు మిల్లు వద్ద 42.5 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని ప్రత్యేక పోలీసు బృందం ఆదివారం తెల్లవారుజామున స్వాధీనం చేసుకుంది. లారీలో రవాణా చేస్తున్న 700 సంచుల్లోని 35 టన్నుల బియ్యాన్ని రైసు మిల్లు వద్ద, తాడిపత్రి నుంచి యాడికికి 150 సంచుల్లోని 7.5 టన్నుల బియ్యంతో వస్తున్న వాహనాన్ని వేములపాడు సమీపంలోని జాతీయ రహదారిపై లారీల విశ్రాంతి క్యాంపు వద్ద ప్రత్యేక పోలీసు బృందం స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు రాత్రి గస్తీ తిరుగుతున్న పెద్దపప్పూరు ఎస్సై నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలోని ప్రత్యేక పోలీసు బృందం ఈ దాడులు నిర్వహించి, స్వాధీనం చేసుకున్న లారీలను యాడికి పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. ఏఎస్పీ సెర్చ్ వారెంట్ జారీ చేయ డం ద్వారా రైసు మిల్లులో నిల్వ ఉంచినట్లు భావిసు న్న 4 లారీల పీడీఎస్ బియ్యంతో పాటు మిలు ను కూడా ఎస్సై వెంకట రమణయ్య, రెవెన్యూ అది కారులతో జప్తు చేయిం చినట్లు పోలీసులు తెలిపారు.

ప్రత్యేక బృందం పట్టుకున్న అక్రమ బియ్యం

ఏమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె ను కలసిన డైరెక్టర్ ప్రవీణ

ఓబులదేవరచెరువు, ఆగస్టు 10, ప్రభాతవార్త :

కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ఎంపికైన మండలంలోని వేమారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బుద్దల ప్రవీణాగోపినాథరెడ్డి దంపతులు ఆదివారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పీపీకేకే విద్యాసంస్థల అధినేత కృష్ణ కిషోర్ రెడ్డిని వారి స్వగృహంలో కలసి కదిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి కండువాతో సత్కరించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అదేవిధంగా నియోజకవర్గ పర్యట నలో ఉన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని సైతం కలసి ఖాద్రి శునీ కండువా తో సత్క రించి ప్రసాదాన్ని అందిం చారు. కొత్తచె రువు మార్కె ట్ యార్డ్ డైరెక్టర్‌గా ఎం పిక చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా మ న్నారు. పార్టీ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.

ఏమ్మెల్యేతో ప్రవీణ దంపతులు

జడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, టిడిపి అభ్యర్థికి ఓటు వేయాలని అడుగు తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఆగస్టు 10 ప్రభాతవార్త

పులివెందుల రూరల్ మండలం జడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచా రంలో ఎమ్మె ల్యే బండారు శ్రావణిశ్రీ ఆదివారం కూటమి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డికి మద్దతుగా అచ్చవెల్లి గ్రామంలో లతారెడ్డి కుమారుడు మారెడ్డి రామిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థికి ఓటు వేయాలని ఎ మ్మెల్యే బండారు శ్రావణి పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విలువలకు పాతర..ఆ అధికారికి జాతర..!

ః తులసి వనంలో గంజాయి మొక్కలా మారిన ఓ పోలీసు అధికారి

ః ఎస్పీ,ఇంటిలిజెన్స్, పై అధికారుల ఫిర్యాదులపై ఉన్నతాధికారుల ఉదాసీనత

ఈ ఏడాది ఏప్రిల్‌లో ఏఎస్పీ చొరవతో స్వాధీనం చేసుకున్న 30 టన్నుల బియ్యం

ఏప్రిల్ 16న రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న 5.25 టన్నుల బియ్యం

ఏఎస్పీ చొరవతో ఈ ఏడాది మార్చిలో రాయ లచెరువులోని స్వాధీనం చేసుకున్న బియ్యం

తాడిపత్రి, ఆగస్టు 10, ప్రభాతవార్తః

శాంతి భద్రతలు కాపాడటం, అసాంఘీక కార్యక్రమాలను అరికట్టడం, ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులను రక్షించడం పోలీ సుల బాధ్యత. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ విలువలను పాటిం చడమే పోలీసులకు కత్తిమీద సాముగా మారుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో తాడిపత్రి సబ్ డివిజన్‌లోని ఓ పోలీసు స్టేషన్‌కు ఎస్‌హెచ్‌వోగా వ్యవహరిస్తున్న అధికారి కనీస విలువలకు పాతరేసి అవినీతి, అక్రమార్జనతో పోలీసు శాఖకు అపఖ్యాతి తెచ్చిపెడుతున్నాడు. తులసి వనంలో గంజాయి మొక్కలా మారిన ఆ పోలీసు అధికారి తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తు తున్నా పట్టించుకునే నాథుడే లేరు. ప్రజలను జలగలా పట్టి పీడి స్తూ..అక్రమాలకు ఆయువు పోస్తూ తన పబ్బం గడుపుకుంటున్న ఆ పోలీసు అధికారి ఏడాది తిరగకనే తన పరిధిలోని ప్రజల్లో చాలా చెడ్డపేరు తెచ్చుకున్నాడు. ప్రజల నుంచి వెళ్లువెత్తుతున్న విమర్శలు, ఉన్నతాధికారులకు చేరుతున్న ఫిర్యాదులు, సిబ్బంది చేస్తున్న ఆరోపణలు, పై అధికారుల విచారణలు, ఎస్పీ, ఇంటిలిజెన్స్ వర్గాల నిక్కచ్చి సమాచారం ఇవేవీ ఉన్నతాధికారుల ఉదాసీనతను కదల్చకపోవడం గమనార్హం. జూదం, వ్యభిచారం వంటి వాటిపై చోద్యం చూడటం, అక్రమార్జనతో చెడ్డపేరు మూటగట్టుకున్న ఆ అధికారిని ఉన్నతాధికారులు కదల్చలేక పోవడంతో ప్రజలు కూడా ఆ అధికారిని భరించడం అలవాటు చేసుకున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

ః **బియ్యం చుట్టూ అధికారం, రాజకీయం –** తాడిపత్రి సబ్‌డివిజన్ పరిధిలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు యాడికి పెట్టింది పేరు. ఈ బియ్యం అక్రమ రవాణాయే ఆ అధికారికి కాసులు కురిపిస్తోంది. తన స్టేషన్‌కు నెలకు రూ. 1.60 లక్షలు ఇచ్చి మీరేమైనా చేసుకోండి అనే రీతిలో అక్రమ బియ్యం రవాణాను ప్రోత్సహి స్తున్నాడని అధికార పార్టీ నాయకులే విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొందరు నాయకులు ఆ అధికారికి ముడుపులు ఇస్తున్నప్పుడు మాకెందుకు ఇవ్వవని బియ్యం వ్యాపారిని బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించారు. స్టేషన్‌కు పోగా తక్కిన మొత్తంలో రూ. 1 లక్ష వరకు తింటున్న ఆ అధికారిని సాకుగా చూపి కొందరు నాయకులు వ్యాపారి రైస్ మిల్లు వద్దకు వాహనాలతో వెళ్లి దబాయించడం పరిపాటిగా మారింది. ఇటీవల ఎస్‌డీపీవోగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆ అధికారి తీరుపై ప్రత్యేక దృష్టి సారించడంతో తరచూ అక్రమాలు బయట పడుతుండటం విశేషం. ఏఎస్పీ దృష్టి సారించడంతో ఈ ఏడాది మార్చి 18న అక్రమంగా నిలువ ఉంచిన రూ. 8 లక్షలకు పైగా విలువైన పీడీఎస్ బియ్యం ఆ అధికారి ప్రమేయం లేకుండా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంలో అక్కడే నిలువ ఉన్న టన్నుల కొద్దీ బియ్యాన్ని మాఫీ చేసేందుకు ఆ పోలీసు అధికారే మండల స్థాయి రెవెన్యూ అధికారితో మాట్లాడి రూ. 4 లక్షలకు పైగా డీల్ కుదిర్చినట్లు అప్పట్లో పెద్ద దుమారం రేగింది. ఏఎస్పీ ప్రత్యేక చొరవతోనే రాయలచెరువులోని ఓ తోటలో పెద్ద ఎత్తున అక్రమంగా నిలువ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు స్వాధీన పరిచారు. తన గుట్టు బయటపడుతోందని, తన అక్రమాలు బహిర్గతమవుతున్నాయని గ్రహించిన ఆ అధికారి రాష్ట్ర స్థాయిలో పైరవీ చేసి తన స్థానాన్ని పదిల పరుచుకున్నాడనే చర్చ సాగుతోంది. అయితే అక్రమార్జనను మాత్రం వదులుకోలేని ఆ అధికారి ఆశీస్సులతో పీడీఎస్ అక్రమ వ్యాపారం యథావిధిగా కొనసాగుతోంది. ఏడాది కాకనే రూ. 20 లక్షలకు పైగా అక్రమార్జన చేశాడనే వాదనలు పోలీసు వర్గాల్లోనే చర్చసాగుతోంది. అతని వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తితో ఉన్న పై అధికారి విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపినా, ఎస్పీ, ఇంటిలిజెన్స్ వర్గాల నుంచి సమాచారం వచ్చినా ఉన్నతాధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం ఆ అవినీతి అధికారికి మరింత బలాన్నిస్తోందనే వాదనలు లేకపోలేదు. ఇలాంటి అవినీతి అధికారులపై నమ్మకం సన్నగిల్లిన ఏఎస్పీ ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకొని తన సబ్‌డివిజన్ పరిధిలో జరిగే అక్రమాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఆ ప్రత్యేక బృందంతోనే ఆదివారం తెల్లవారు జామున రైస్‌మిల్లుపై దాడిచేసి 37 టన్నులకు పైగా బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఃఆ అధికారి అండతో అక్రమ బియ్యం రవాణాతో అధిక ఆదాయం పొందుతున్న వ్యాపారిపై ఇటీవల కొందరు మండల స్థాయి నాయకులు ధ్వజమెత్తడం, తమకు కూడా మామూళ్లు ఇవ్వాల్సిందేనని పట్టుపట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఒక నాయకుడు మిల్లుదగ్గర ఉన్నాను వచ్చి కొంత సొమ్ము ఇచ్చిపో అన్నట్లు, మరో నాయకుడు కారులో వచ్చి నాకు కూడా మామూళ్లు ఇవ్వాల్సిందేనంటూ రెండు రోజులు వివాదం సృష్టించడం, మొదట వచ్చిన నాయకుడు రాయలచెరువుకు చెందిన ఇద్దరు అనుచరులను వెంటపెట్టుకొని వచ్చి మిల్లు బంద్ చేయాల్సిందేనని హకుం జారీ చేయడం వంటి విషయాలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. వీటన్నింటిపై పోలీసు ఉన్నతాధికారులు దృష్టి సారించి శాంతిభద్రతల పరిరక్షణకు ఆ అవినీతి అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి - ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 10 ప్రభాతవార్త

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ప్రకటనలో తెలిపా రు.అర్జీదా రులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయి నా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్. వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

.నేడు అనగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వ హించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబం ధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమై నప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకో వాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్‌అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మె ంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నా మన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసు కురా వాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంచార్జ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

వాల్మీకి మహర్షి బోధనలు మానవాళికి ఎంతో అవసరం

: ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

బుక్కరాయసముద్రం ఆగస్టు 10 ప్రభాతవార్త

వాల్మీకి మహర్షి బోధనలు మానవాళికి ఎంతో ఉపయోగపడతాయని సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అన్నారు. ఆదివారం బుక్కరాయస ముద్రం మండలంలోని కేకే అగ్రహారం గ్రామంలో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవితము ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు అనంతపురం రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు, బుక్కరాయ సము ద్రం సీఐ పుల్లయ్య, టిడిపి నాయకులు పసుపుల శ్రీరామ్ రెడ్డి, మాజీ మండల కన్వీ నర్ దండువారిపల్లి ఆదినారాయణ, రాము,మాజీ సర్పంచ్ గోవిం దరెడ్డి, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

అశ్వత్థంలో శ్రావణమాసం పూజలు

శ్రీఅశ్వత్థనారాయణస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

పెద్దపప్పూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన అశ్వత్థంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మూడవ ఆదివారం పురస్కరించుకుని శ్రీఅశ్వత్థనారాయణస్వామికి అర్చకులు పంచామృతాభిషేకాలు అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అలాగే శ్రీచక్రభీమలింగేశ్వరునికి అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ పంచామృతా భిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జె.సి

వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో ఆదివారం జరిగిన పలు వివాహాలకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి గిఫ్ట్ అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఎమ్మెల్యే వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

- మాల కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొంకరి కమలమ్మ

తాడిపత్రిటౌన్, ఆగస్టు 10 ప్రభాతవార్త

జగన్‌మోహన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని మాల కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొంకరి కమలమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మొన్న జగన్‌మోహన్‌రెడ్డి మానవత్వం మరిచి తన కాన్వాయ్ ఢీ కొని వృద్ధ దళితుడు సింగయ్య ప్రాణాలు కోల్పోయేలా చేసి ఆ విషాద ఘటన దాచిపెట్టేందుకు చేసిన గుప్పింతలు వైసిపి ఆడిన బొంకు రాజకీయాలు రాష్ట్ర ప్రజలందరూ కళ్లారా చూశారన్నారు. ఇదే దోరణి నిన్న తిరుపతిలో మళ్లీ బయటపడిందన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరులు అనిల్‌రెడ్డి, దినేష్‌రెడ్డి మరో వ్యక్తి ముగ్గురు కలిసి ఒక దళిత యువకున్ని రూములో బంధించి క్రూరంగా దాడి చేశారన్నారు. అతన్ని కొడుతున్న వీడియోలు చిత్రీకరించి బాధిత తండ్రికి పంపి పైశాచిక ఆనందం పొందారన్నారు. అయినా సిగ్గు లేకుండా మేము క్షమాపణ చెప్పాం మీకేం సమస్య అని మాట్లాడడం వైసిపి నాయకత్వంలోని అహంకారాన్ని బయటపెడుతోం దన్నారు. ఇలాంటి దాడులు ఒక వ్యక్తిపై జరిగిన హింస మాత్రమే కావు, అవి మొత్తం దళిత సమాజాన్ని అవమానపరిచే భయపెట్టే ప్రయత్నాలేనన్నారు. వైసిపి ఒక దళిత వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైం దన్నారు. దళిత సమాజంపై ఇలాంటి దాడులను ఎవరూ సహించర న్నారు. నిజంగా తళితులపై జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి వుంటే దళితులపై దాడులు చేసిన ఆ పార్టీ నేతలను, రౌడీలను వెంటనే పార్టీ నుండి బహిష్కరిం చాలన్నారు. నేరస్తు లు ఎవరైనా కావచ్చు, రాజకీయ నాయకులైనా వారి అనుచరు లైనా శాంతిభద్రతల పరిరక్షణ కు ప్రజల సంరక్షణకు కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆమె తెలియచేశారు.

మాల కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొంకరి కమలమ్మ